ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 112 శుక్రవారం 13-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

ఘనంగా తుమ్మిడికుంట చెరువు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

ఎమ్.లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి :(కూకట్ పల్లి)

తుమ్మిడికుంట చెరువు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధికి సంబంధించిన ఫొటో ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకిస్తూ, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామంతాపూర్ పెద్ద చెరువు వద్ద గుడిసెలు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తుమ్మిడికుంట చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడం సంతోషకరమని, చెరువుల పరిరక్షణతో పాటు వాటి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చెరువుల పునరుద్ధరణ వల్ల పరిసర ప్రాంతాల



ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ విప్ మహేందర్ రెడ్డి ,సినీ నటుడు నాగార్జున , హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ , సిఎంసి కమిషనర్ సృజన ,లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ , లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే నాయిని

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ, వడ్డేపల్లి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన దక్షిణ ప్రాకార సాలాహార ప్రతిష్ఠ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకు లు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కార్యక్రమా ల్లో భాగంగా భక్తులకు మరింత ఆహ్లాదకరంగా, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా దేవాలయాన్ని తీర్చిదిద్దుకోవడం సంతోషకర మన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సూచించిన విధంగా ఆలయ ద్వారం వద్ద, వెనుక భాగంలో శంఖు,చక్రాల ప్రతి మలతో సుందరంగా తీర్చిది ద్దితే ఆలయానికి మరింత ప్రత్యేకత చేకూరుతుందని పేర్కొన్నారు.ఆలయ అభి వృద్ధికి అవసరమైన పనుల కోసం ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.ఇందుకు సంబం ధించి జిల్లా కలెక్టర్



తో మాట్లాడి నిధుల మంజూరుకు అవసర మైన ఆమోద ప్రక్రియను వెంటనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.దేవాలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు,కాలనీ వాసులకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు, స్థానిక డివిజన్ అధ్యక్షులు సుధాకర్, నాయ కులు నేహాల్, మందల సమ్మ య్య, మేరి,టీఎన్జీవోస్ ప్రతి నిధులు ఆకుల రాజేందర్, కారం రవీందర్ రెడ్డి, ఏ. జగన్మోహన్, బి. సోమయ్య, కోలా రాజేష్, పి. వేణుగోపాల్, రాజేష్, శ్యామ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలి..

క్రీడా పోటీలను ప్రారంభించిన ఎస్సై చంద్రకుమార్



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

విద్యార్థులు చదువులతో పాటు క్రీడాల్లో రాణించాలని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎస్ చంద్రకుమార్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ బీసీ బాలుర పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ -17 విభాగంలో జరిగే ఈ క్రీడా పోటీల ను ఎస్సై చంద్రకుమార్ ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి వరకు క్రీడాల్లో రాణించాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య, ప్రిన్సిపాల్ కె. మాన్సీ, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, డిప్యూటి వార్డెన్ ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, వ్యాయాను. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించ డమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. పింఛన్ల మంజూరుకు ఎలాంటి టార్గెట్ లేదని, నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తామని తెలి పారు.ధర్మసాగర్ మండలంలోని సుస్మిత గార్డెన్స్‌లో నిర్వహిం చిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ధర్మసాగర్, రాంపూర్ గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు రూ.19.43 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు, 27 మంది లబ్ధిదారులకు రూ.27.03 లక్షల కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అలాగే తుర్కకాశ గ్రామానికి చెందిన 15 మంది మైనారిటీ లబ్ధిదారులకు రూ.9 లక్షల విలువైన వివిధ రకాల టూల్ కిట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య పంపిణీ చేశారు.

ధర్మ సాగర్ మండలంలో కొత్తగా ఐదు కేటగిరీల కింద మొత్తం 729 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. ఇందులో 370 మంది వితంతువులకు రూ.7,45,920, 209 మంది దివ్యాంగులకు రూ.8,39,344, 44 మంది ఒంటరి మహిళలకు రూ.88,704, 102 మంది గీత కార్మికులకు రూ.2,05,632, నలుగురు చేనేత కార్మికులకు రూ.8,064 చొప్పున నెలవారీ పింఛన్లు అందనున్నాయి. మొత్తం రూ.18,87,664 ప్రతి నెలా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.

అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు పింఛన్ల కోసం నాలుగైదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నట్లు తెలిపారు. ప్రభుత్వం ఐదు కేటగిరీల్లో రాష్ట్ర వ్యాప్తం గా కొత్తగా 4.50 లక్షల పింఛ న్లు మంజూరు చేసిందని, ఇప్పటికే ఉన్న పింఛన్లతో కలిపి సుమారు 45 లక్షల మందికి ఏటా రూ.12 వేల కోట్లతో పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇంకా అర్హులు ఎవరైనా మిగిలిపోతే సర్పంచులు, ఎంపీడీవోలు గుర్తించి దరఖాస్తులు చేయిం చాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు కళ్లముందే కనిపిస్తున్నా కొందరు రాజకీయ అక్కసుతో విమర్శలు చేస్తు న్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు.

అధికారం కోల్పోయామన్న అసహనంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని విమర్శిం చారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళ లు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందు తుందని అన్నారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ చారిత్రక పాత్ర ఉందని, రాజీవ్‌గాంధీ ఆశయాలకు అప్పటి ప్రధాని పీవీ నరసిం హారావు చట్టబద్ధత కల్పిం చారని గుర్తుచేశారు. మహిళ లకు సర్పంచులుగా అవకాశా లు వచ్చినప్పుడు వారి భర్తలు వారినే స్వతంత్రంగా బాధ్య తలు నిర్వహించేలా ప్రోత్సహిం చాలని సూచించారు. బీఆర్ ఎస్ కుటుంబంలోని పరిణా మాలను ప్రస్తావిస్తూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఘాటుగా స్పందించారు. సొంత కుటుంబానికి చెందిన మహిళే బయటకు వచ్చి తమ కుటుంబంలోని వ్యక్తులపై, రాష్ట్రాన్ని దోచుకున్నారంటూ ఆరోపణలు చేస్తున్న పరిస్థితిని ప్రజలు గమనించాలని అన్నారు. ఇంటి విషయాలను సాధారణంగా బయటపెట్టని మహిళే ఇంతలా మాట్లాడు తోందంటే ఆమె ఆవేదనను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ జేఏసీ కార్యాచరణ

ఐక్యంగా పనిచేయాలని సీనియర్ నాయకుల నిర్ణయం

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జేఏసీ తీర్మానం

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అట్టడుగు వర్గాల వరకు చేరేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి రావడం, కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు సంకల్పించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ఐక్యతతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము



వేణు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంజీవరావు, సీనియర్ నాయకులు సీహెచ్ కొండల్ రెడ్డి, కార్పొరేటర్‌గా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మాజీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్‌పుత్, రాజశేఖర్ రెడ్డి, సుంకన్న, గోవింద్ గౌడ్, ఎస్సీ సెల్ రాము, మైనారిటీ సెల్ చోటా మొయిజ్, షేక్, నాగేశ్వరరావు, నరేష్, వెంకటేష్ యాదవ్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుడు భార్యకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేత..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి : గాయత్రి బ్యాంకు మంచిర్యాల శాఖ ఖాతాదారులైన నజీర్ మొహమ్మద్ ప్రమాదవశాత్తు మరణించగా మృతుడికి గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా అతని భార్య అయిన ఫాతిమా బి కి 2లక్ష ల రూపాయల ప్రమాద భీమా చెక్కును మంచిర్యాల కార్పొరేటర్ మహమ్మద్ గౌసుద్దీన్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్,జి.సుధాకర్, సీనియర్ ఆఫీసర్ ఆర్.రమేష్ జూనియర్ ఆఫీసర్ ఈ.శివ కుమార్ పాల్గొన్నారు. అలాగే రైతులకు 10.50% చొప్పున వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని వారు తెలియజేశారు. మంచిర్యాల పరిసర గ్రామాలలో బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించడం ద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను అందుబాటులోకి తెచ్చారని వారు ప్రశంసించారు. అనంతరం బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్ మాట్లాడుతూ వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా మంచిర్యాల పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అలాగే తక్కువవడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 10000/-తో ఋణాలను అందిస్తున్నాము. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో జిరాక్స్ ను బ్యాంకు వద్ద ఉచితంగా,అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు పోస్టు ఆఫిస్ డిపాజిట్లపై కేవలం 0.83 పైసలకే అనగా 10% పిఏ రేటుకి ఋణాసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా వారు కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిలా మెట్ పల్లి లోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మెట్ పల్లి మండలానికి సంబంధించి ఏమ్మెల్యే కోటాలో మంజూరైన 82 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందించినందుకు గాను పలువురు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ చౌక్ పాత బస్టాండ్ వరకు బస్సు రావాలని బిఆర్ఎస్ నేతలు ధర్నా..



తిరుపతి, ప్రత్యక్ష సాక్షి, మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

బెల్లంపల్లి నుండి రావలసిన బస్సు నెన్నెల మరియు మైలారం వరకు ప్రతిరోజు 5 ట్రిప్పులు నడిపించాలని సర్పంచ్ ఎండి ఇబ్రహీం నాయకత్వంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాలో ఎండి ఇబ్రహీం సర్పంచ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బస్సును ఊరి బయట ఆపకుండా పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు నడిపించాలని అధికారులను డిమాండ్ చేశారు, విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజలకు వసతులు ఉంటాయని కోరారు అంబేద్కర్ చౌరస్తా పాత బస్టాండ్ వరకు ఖచ్చితంగా నడిపించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సర్పంచ్ అధికారులకు డిమాండ్ చేశారు, గత కొన్ని దశాబ్దాల నుండి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు వస్తున్నప్పటికిని నేడు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు కొందరు బస్సును అడ్డుకుంటున్నారని తెలిపారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎండి ఇబ్రహీం, మాట్లాడుతూ ప్రజల సౌకర్యాల కోసం ఆర్టీసీ బస్సును మండల కేంద్రంలో దశాబ్దాల కాలం నుండి వస్తున్నది కావున ఇప్పుడు రాకపోవడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు, ఆవేదన వ్యక్తం చేశారు..

ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెబుతూ మరోవైపు ప్రజలకు వ్యతిరేకమైన పనులకు పాల్పడుతున్నారని అన్నారు, అధికార పార్టీ నాయకులు ప్రజల వసతుల కోసం ఆలోచించాల్సిందే పోయి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారని అలా కాకుండా ప్రజల పక్షాన ఆలోచించాలని కోరారు, పట్టుదలతో కచ్చితంగా ఎట్టి పరిస్థితుల్లో ఆర్టీసీ బస్సును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పాత బస్టాండ్ వరకు నడిపించేంతవరకు మా పోరాటం ఆగదని ఉద్యమాలు చేస్తూనే ఉంటామని లేనిపక్షంలో మంచిర్యాల డిపో ఎదుట పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు, బెల్లంపల్లి నుండి మైలారం వరకు ప్రతిరోజు ఐదు ట్రిప్పులు కచ్చితంగా నడిపించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సర్పంచ్ ఇబ్రహీం డిమాండ్ చేస్తూ హెచ్చరించారు, స్థానిక ఎస్సై జగదీష్ రెడ్డి, పోలీసులు వచ్చి శాంతింప చేశారు, సంబంధిత అధికారులతోని మాట్లాడతామని న్యాయం చేస్తామని ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు సర్పంచ్ గారు ధర్నాను విరమింప చేశారు.. ఈ కార్యక్రమంలో కీసరి సంతోష్, ఉప సర్పంచ్, మరియు వార్డు మెంబర్లు భాస్కర్, కే సంతోష్, టిఆర్ఎస్ నాయకులు దుర్గం కృష్ణస్వామి, మాజీ ఉపసర్పత్తి గడ్డం స్వామి గౌడ్, తోట ఆశన్న, ఆర్ వరుణ్ కుమార్, దుర్గయ్య, రాము, అంజన్న, తిరుమల, శ్రీశైలం, రాజు, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని చాటిన దీప్తి..

యువ క్రీడాకారులకు ఆదర్శం... ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జపాన్‌లో ఇటీవల నిర్వహిం చిన ఆసియా పారా గేమ్స్--2026లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ ముద్దు బిడ్డ, వర్ధన్నపేట నియోజక వర్గానికి చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవంజిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించి అభినందించారు. హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో దీప్తి జీవంజిని శాలువాలతో సత్కరించి, ఆమె సాధించిన అద్భుత విజయానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. జపాన్‌లో జరిగిన ఆసియా పారా గేమ్స్--2026లో మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో దీప్తి జీవంజి కేవలం 56.36 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడంతో పాటు తన ప్రతిభతో రికార్డు సృష్టించ డం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై తెలంగాణ రాష్ట్రం పేరును మారుమోగించి, భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవంజి విజయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియా డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ క్రీడల్లో విజయం సాధించాలంటే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరమని, ఈ లక్షణాలకు దీప్తి జీవంజి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ తన అసాధారణ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి స్వర్ణ పతకం సాధించడం అభినందనీయ మని తెలిపారు.

ఆత్మవిశ్వా సంతో ముందుకు సాగితే అసాధ్యమనుకున్న లక్ష్యాలను సైతం సాధించవచ్చని దీప్తి తన విజయంతో నిరూపించారని పేర్కొన్నారు. దీప్తి సాధించిన ఈ విజయం కేవలం ఒక పతకానికే పరిమితం కాదని, ఎందరో యువతీ యువకులకు, ముఖ్యంగా పారా క్రీడాకారులకు కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని అందించే గొప్ప విజయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన ప్రోత్సాహం,శిక్షణ, అవకాశాలు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుత విజయాలు సాధించ గలరని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన దీప్తి జీవంజి అంతర్జా తీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం నియోజక వర్గ ప్రజలందరికీ గర్వకారణమని, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతిభావంతులైన క్రీడాకారు లకు ఎల్లప్పుడూ తన ప్రోత్సా హం, సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం దీప్తి జీవంజిని మరోసారి అభినందిస్తూ, రాబోయే అంతర్జాతీయ పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకాంక్షించారు. ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి క్రీడాకారిణికి రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దీప్తి జీవంజీని తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి 18వ వర్ధంతి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు..

డి సుధాకర్ ప్రత్యక సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లామెట్‌పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేహౌహౌతుమ్మల వెంకటరమణారెడ్డి దామన్న గారి 18వ వర్ధంతిని వారి విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి గురువారం నివాళులు అర్పించడం జరిగింది నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన అనేక అభివృద్ధిపనులు చేసిన నాయకుడు దామన్న అని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఆయన చేసిన సేవలు గురించి మాట్లాడారు వారి ఆశయాలను కొనసాగించాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడ్ల రమేష్ అరిగెల రాకేష్ కొల్లెపు శ్రీనివాస్ శ్రీకర్ గౌడ్ సుంకేటి విజయ్ గంప శ్రీనివాస్ సుతారి భూమ రెడ్డి భీమనాతి విజయ్ అరిగెల అజయ్ నాగుల రంజిత్ మారంపెల్లి రంజిత్ పడిగేలా శ్రీనివాస్ ముక్క మధు తదితరులు పాల్గొన్నారు.



పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ చైర్మన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచి, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని, రోడ్లు, మురికి కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుధ్య సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

పట్టణ పరిశుభ్రత కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని ప్రజలు కూడా రోడ్డుపైన చెత్త వెయ్యకుండా తడి చెత్తను తడి చెత్తగా పొడి చెత్తను పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటో లకు ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ప్రజల సహకారం ఉంటేనే పట్టణం కూడా మరింత పరిశుభ్రంగా ఉంటుందని పట్టణాన్ని పరిశు భ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలని వారన్నారు పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ జవాన్లు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా కోరుట్ల పట్టణం కోరుట్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండలం మరియు పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మొత్తం రూ. 12,42,000 పన్నెండు లక్షల నలభై రెండు వేల రూపాయలు విలువైన 54 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.



ఏఐకేఎస్ బహిరంగ సభను జయప్రదం చేయండి..

సిపిఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఈ నెల 15న నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల ప్రాంగణంలో నిర్వ హించే రైతు మహాప్రదర్శన, బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని అదాలత్ సెంటర్ లో అమర వీరుల స్థూపం వద్ద పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 36వ జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడు తూ.. ఈ నెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపా రు. 15వ తేదీన జరిగే భారీ రైతు బహిరంగ సభకు మాజీ ఎంపీ బృందా కరత్, ఎఐకెఎస్ అఖిల భారత అధ్యక్షులు అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్‌తో పాటు పలు వురు జాతీయ రైతు సంఘాల నాయకులు హాజరవుతారని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్య లను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్నప్పటికీ రైతులకు అవసరమైన సబ్సిడీలు, రాయితీలు అందించకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి, గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు.రైతు రక్షణే దేశ రక్షణ అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుం దని తెలిపారు. 15న నల్లగొం డలో జరిగే రైతు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావా లని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జగనాల ఉప్పలయ్య ,ఇస్లావత్ రవీందర్ , రాజు, సుకర్ణ , మనోహర్, నాయకులు సంపత్, దుడపాక రాజేందర్, దాసరి నరేష్ ,నాలగిరి కొమురయ్య, మాచర్ల సతీష్, సుభద్ర, సాంబరాజ్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సిసిఎస్, సబ్ ఇన్స్పెక్టర్‌కు సన్మానం..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో గల రంగసాయిపేట శివారులో గల దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇటీవల పదవీ విరమణ పొందిన దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు,పోతుమంచిశ్రీనివాస్ రాజు గారిని గురువారం రోజు ఉ దయం దామెర చెరువు స్విమ్మర్స్ సభ్యులు ఘనంగా పూలమాల, శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది, శేర్ల. అనిల్ కుమార్ మాట్లాడుతూ మన తోటి దామెర చెరువు స్విమ్మర్ 38 సంవత్సరాలు ఉద్యోగ సర్వీస్ పూర్తి చేసుకుని, మట్టేవాడ పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందడం, అతని క్రమశిక్షణకు నిదర్శనమని అతని సేవలను ప్రభుత్వం గుర్తించి సి.పి శ్వేత చేతుల మీదుగా ఇటీవల సేవా పథకం అవార్డు పొందడం జరిగిందన్నారు.

ఉద్యోగంలో ఉన్నప్పుడు నిబద్ధతతో మరియు అంతర్రాష్ట్ర ముఠాలను పట్టుకోవడంలో దిట్ట అని పేర్కొన్నారు. ఇకముందు తన సేవలను సమాజానికి ఉపయోగపడేలా పేద ప్రజలను ఆదరించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. వారి పిల్లలు ఉన్నత ఉద్యోగాల రిత్యా విదేశాలలో స్థిరపడ్డారని ఇకపై ప్రజాసేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామెర చెరువు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంకతి. రాజేందర్, ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల.రాములు, కోశాధికారి నాగపురి సురేందర్, గౌరవ సభ్యులు కాసర్ల భాస్కర్,హబీబ్, గుర్రాల కుమార్, రాజేందర్, సత్యం, శ్యామ్, మాడిశెట్టి. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుని సన్మానించిన రామగుండం సిపి అంబర్ జూ కిషోర్

తిరుపతి, ప్రత్యక్ష సాక్షి, మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

రాష్ట్రస్థాయి ఫిలిం షార్ట్ పోటీల్లో తృతీయ స్థానం చిత్ర దర్శకులు. పొట్టేల నాగరాజుని రామగుండం సిపి అంబర్ జూ కిషోర్ సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల రక్షణ ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు, ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు శాఖ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు, ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల ప్రజలకు పూర్తి నమ్మకం ఉ ందని మరింత భరోసాను పెంపొందించే విధంగా షార్ట్ ఫిలిం లను రూపొందించాలని సీపీ సూచించారు..

ముఖ్యంగా సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనలు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే దుస్పరిణామాలపై ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించేలా నాణ్యమైన షార్ట్ ఫిలిమ్స్‌ను ప్రొఫెషనల్ స్థాయిలో రూపొందించాలని తెలిపారు, సృజనాత్మకతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే చిత్రాలు సమాజంలో



సానుకూల మార్పుకు దోహద పడతాయని సిపి గారు పేర్కొన్నారు, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలను రూపొందించి పోలీస్ శాఖకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని చిత్ర దర్శకుడు పుట్టాల నాగరాజుని సిపి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎన్ బి ఐ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, దుర్గం ఎల్లయ్య నేత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేతకానికుల మహోర్ సంఘం, మంచిర్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్ తదితరులు పాల్గొన్నారు


కాంగ్రెస్ కార్యకర్తకు ఘన నివాళులు..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

దివంగత నాయకుడు కీ.శే. వడ్లూరి ప్రవీణ్ కుమార్ గారి పెద్దకర్మ కార్యక్రమం గురువారం పెగడపెల్లిలో ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యుల ప్రియ శిష్యుడిగా పేరుపొందిన ప్రవీణ్ కుమార్ గారి సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కడారి తిరుపతి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఉపసర్పంచులు, ఏఎంసీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై దివంగత నాయకుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు వడ్లూరి ప్రవీణ్ కుమార్ గారి ప్రజాసేవలను, ప్రజలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయన మరణం పార్టీకి, స్థానిక ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. “భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల హృదయాల్లో, జ్ఞాపకాలలో వడ్లూరి ప్రవీణ్ కుమార్ గారు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారు” అని నాయకులు పేర్కొన్నారు.



అమ్మవారా? వ్యాధా?



ప్రపంచంలో ప్రతి సంస్కృతి, నాగరికత మనిషికి సంక్రమించే వ్యాధులకు ఏదో రకమైన మూఢనమ్మకాలను ఆపాదిస్తూ ఉంటుంది. పూర్వకాలంలో ఈ వ్యాధుల గురించి శాస్త్రీయ అవగాహన లేనప్పుడు, వ్యాధులు దేవతల యొక్క కోప, ప్రకోపాలని భావించే వాళ్ళు. ఆ దేవతలను ప్రసన్నం చేసుకుంటే వ్యాధి తగ్గుతుందని భావించి అందుకోసం బలులిచ్చి, పూజలు, జాతరలు చేసేవాళ్లు (ఇప్పటికీ జాతరలు చాలా చోట్ల జరుగుతూనే ఉన్నాయి). తరం నుండి మరో తరానికి వారసత్వంగా వచ్చేసరికి నమ్మకాలు ప్రబలి కొండొకచో మూఢ నమ్మకాలుగా తయారవుతాయి. ఈ నమ్మకాలు ప్రజలలో ఒక భాగం అవుతాయి. మన భారతదేశంలో విస్తారమైన నమ్మక వ్యవస్థ నిర్మించబడి ఉంది. రకరకాల వ్యాధుల గురించి రకరకాల నమ్మకాలు ఉన్నాయి. అలాంటి నమ్మకాలలో ఇప్పటికి కూడా ప్రబలంగా, సజీవంగా ఉన్న వ్యాధి చికెన్ పాక్స్ (అమ్మవారు).

ఈ చికెన్ పాక్స్ వ్యాధిని 'అమ్మ పోయడం, అమ్మోరు పోయడం, అమ్మ తల్లి వచ్చింది, అమ్మోరు, ఆటలమ్మ, చిన్నమ్మ వారు, శీతలమ్మ, మాత' ఇలా రకరకాల పేర్లతో అనేక ప్రాంతాలలో అమ్మవారి ప్రభావంగా భావిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మూఢనమ్మకాలతో ఈ చికెన్ పాక్స్ ముడిపడి ఉంది. కానీ ప్రపంచంలో ఎక్కడా లేనన్ని అపోహలు మన దేశంలో ఈ చికెన్ పాక్స్ చుట్టూ అల్లుకొని ఉన్నాయి. మారెమ్మ, గంగమ్మలతో ముడివడి చికెన్ పాక్స్ ఆ మాతకు, తల్లికి వచ్చిన కోపంగా భావిస్తారు ('అమ్మోరు' సినిమాలో మీరు చూసే ఉంటారు). ప్రకృతిని ఆరాధించడం సర్వసాధారణం. కానీ ప్రతి సమస్యని, అనారోగ్యాన్ని కూడా నమ్మిన దేవతలతో ముడిపెట్టి చూడడం సాధారణమైపోయింది. ఈ వ్యాధి వైరస్ అనే విషయం చదువుకున్న వారికి తెలిసినా చాలామంది పసుపు నీళ్లు, పత్యాలు అని పాటిస్తూ ఉంటారు (పుస్తకాల్లో, పాఠాల్లో అది వైరస్. ఇంట్లో అయితే అమ్మవారు అది సంగతి, అదీ భయం). పల్లెల్లో అమ్మవారికి కోడిని బలి ఇవ్వడం, వ్యాధి సోకిన పిల్లలకైతే తల్లిపాలు ఇవ్వకపోవడం, పోత పాలు పట్టడం, చెవుల్లో ముక్కుల్లో నూనె చుక్కలు వేయడం, తీర్థాలు పసుపు నీళ్లు పట్టడం, వేపాకు ముద్దలు తినిపించడం లాంటివి చేస్తూ ఉంటారు.

పూజలు, బలులు, ఉపవాసాలు, జాగారాలు, దిష్టి తీయడం ఈ తతంగంలో భాగమే. చికెన్ పాక్స్ వచ్చినప్పుడు దద్దుర్లు దురద పెడుతూ ఉంటుంది. రోగిని పచ్చి వేపాకుపై పడుకోబెడితే దురద ఇంకా ఎక్కువవుతుంది. వ్యాధి సోకిన వారికి అమ్మవారి పేరుతో రోజుల తరబడి స్నానం చేయకపోతే నీటి బుడ్డలలో బ్యాక్టీరియా చేరి మరింత ప్రమాదంగా మారుతుంది. చికెన్ పాక్స్‌ని ఆటలమ్మవారు, చిన్నమ్మవారు అంటారు కదా, ఆటలాడుతే పోతుందిలే అనుకుంటారు. మూఢనమ్మకాలతో వైద్యం చేయించకపోతే ఇతర సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు బిడ్డ మరణించే ప్రమాదం కూడా ఉంది. చికెన్ పాక్స్ సాధారణంగా పిల్లల్లో కంటే పెద్దవాళ్లలో తీవ్రంగా ఉంటుంది. ఓ మోస్తరుగా పసుపు యాంటిసెప్టిక్‌గా ఉపయోగపడుతుంది. కానీ దురద నుండి ఉపశమనం ఇవ్వదు. ఈ వ్యాధి సోకినప్పుడు శరీరం, చర్మం, పక్క బట్టలను శుభ్రంగా ఉంచుకోవాలి. జ్వరానికి, దురదకు వైద్యులు సూచించిన మందులను వాడాలి. పిల్లల గోళ్లు కత్తిరించి, పలుచని బట్టలు చేతికి చుడితే వాళ్ళు గోకేసుకోకుండా ఉంటారు. తేలికగా అరిగే బలవర్ధకమైన ఆహారం వ్యాధి సోకిన వారికి ఇవ్వాలి. అంతేగాని ఉపవాసం ఉండకూడదు.

శాస్త్రం ఏం చెప్తుంది అంటే ఈ చికెన్ పాక్స్ 'వరిసెల్లో జోస్టర్ వైరస్' వల్ల కలిగే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకినప్పుడు చిన్న దురద బొబ్బలను ఏర్పరిచే చర్మపు దద్దుర్లు ఏర్పడతాయి. అవి చర్మాన్ని కప్పివేస్తాయి. ఛాతీ, వీపు, ముఖంపై ప్రారంభమవుతుంది. తర్వాత శరీరంలోని మిగిలిన భాగాలకు వ్యాపిస్తుంది. దద్దుర్లతో పాటు జ్వరం, అలసట, తలనొప్పి వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. ఐదు రోజుల నుంచి ఈ ఏడు రోజులు వరకు దీని ప్రభావం ఉంటుంది.

ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి నోటి నుండి వెలువడే తుంపర్ల ద్వారా, శరీరంపై ఉన్న నీటి పొక్కుల స్రావాల ద్వారా పక్క నున్న వారికి ఈ వైరస్ వ్యాపిస్తుంది. ఎండిపోయి చెక్కు కట్టిన చర్మం వల్ల హాని లేదు. ఇలాగా ఈ అంటి వ్యాధి పట్ల జాగ్రత్త వహించి సరైన చికిత్స చేయించాలి. అభివృద్ధి చెందిన దేశాల లో చికెన్ పాక్స్‌కి వ్యాక్సిన్లు 1990లో వాడకంలోకి వచ్చింది. గత పదేళ్లుగా మనం దేశంలో కూడా వారిసెల్లో వ్యాక్సిన్ వాడుకలోకి వచ్చింది. ప్రభుత్వాలు ఉచిత టీకాల జాబితాలో దీనిని చేర్చకపోయినా విరివిగా అందుబాటులో ఉంది.

ఈ అమ్మవార్ల గురించి మరొక విషయం మీకు చెప్పాలి. నా చిన్నప్పుడు అంటే దాదాపు 1976 ప్రాంతంలో మా ఊర్లో గోడల పైన స్టెన్సిల్ కటింగ్ రేకు ఫ్రేములపై నీలిమందు రంగు పూసి ఓ ప్రకటనను గోడలపై రాశారు. పూర్తి ప్రకటన గుర్తు లేకపోయినా విషయం గుర్తుంది. అదేమిటంటే "పెద్దమ్మ వారు.. మసూచి ఆనవాళ్లు తెలిపిన వారికి వెయ్యి రూపాయల బహుమతి" అని. అదేదో ఆనవాళ్లు కనిపెట్టేసి, చెప్పేసి ఆ బహుమతి ఏదో నాకే వస్తే బాగుండునని ఆశ నాకు కలిగింది. కొన్నాళ్ళకి ఆ బహుమతిని పది వేల రూపాయలు దాకా పెంచారు (ఎంత పొగరు వీళ్లకు?! అనుకున్నా. అది పొగరు కాదని, సైన్స్ ఇచ్చిన భరోసా అని తర్వాత అవగాహన కలిగింది). అప్పట్లో "ఆ పెద్దమ్మ వారు ఎవరో, మాకు ఎవరికి కనిపించకుండా ఎక్కడ దాక్కున్నారో?? 'ఏదో నాకు గాని నా స్నేహితులకు గాని ఆ మాటకొస్తే మా ఊరిలో ఎవరికీ దొరకలేదు. బహుమతి కూడా అందలేదు. అది వేరే సంగతి అనుకోండి.

తర్వాత తర్వాత తెలిసింది. పెద్ద అమ్మవారు అంటే అతి భయంకరమైన అంటు వ్యాధి అయిన "మసూచి" అని (పెద్దమ్మవారు, స్పోటకం, స్మాల్ పాక్స్ అని కూడా అంటారు). ఆ "పెద్ద అమ్మవారిని" ఈ భూమండలం నుండి తొలగించారని, నిర్మూలించారని, ఇకపై ఆ వ్యాధి ఎవరిని బాధించదని తెలిసింది.

దాదాపు మూడు వేల సంవత్సరాలుగా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్ల మందిని పొట్టను పెట్టుకున్న "మసూచి" (స్మాల్ పాక్స్) అంటువ్యాధి నిరోధించడానికి డాక్టర్ ఎడ్వర్డ్ జెర్నర్ 1796లో వ్యాక్సిన్‌ను కనుగొన్నారు. ఆ వ్యాక్సిన్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమై, అవగాహన చేసుకొని, నమ్మకం పెంచుకొని, వ్యాక్సిన్ అందుబాటులో వచ్చి, అందరూ వ్యాక్సిన్ తీసుకొని ఆ వ్యాధిని పూర్తిగా తొలగించడానికి దాదాపు 200 ఏళ్లు పట్టింది. అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత 1980లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) భూమిపై మసూచి వ్యాధి పూర్తిగా తొలగి పోయిందని ప్రకటించింది. అంటే ఇకపై భూమిపై ఎవరికి మసూచి వచ్చే అవకాశం లేదన్నమాట.

ఇలాగే రానున్న కాలంలో చికెన్ పాక్స్‌ను కూడా ఈ భూమిపై నుండి పంపించవచ్చు. కాబట్టి ఇవన్నీ వ్యాధులే తప్ప అమ్మవారి కోపతాపాలు, ఆటలు కాదని ప్రజలు గ్రహించాలి.

మతాధిపతులైనా, పీఠాధిపతులైనా, బాబాలైనా జబ్బు వస్తే డాక్టర్ని సంప్రదించాలి తప్ప మంత్రాలు, తాయెత్తులు, పూజలతో, పవిత్ర జలాలతో, ప్రార్థనలతో, యజ్ఞ యాగాదులతో ఎవరూ నయం చేయలేరని చరిత్ర నిరూపించింది. 'కరోనా' దాన్ని మరొకసారి బల్లగుద్ది ప్రపంచానికి చాటి చెప్పింది.

'తులసి'తో జ్ఞాపకశక్తి మెరుగు




భారతీయులు పవిత్రంగా భావించే 'తులసి' ఇప్పటికే మన దేశంలో ఆయుర్వేద ఔషధాల్లో ప్రసిద్ధి చెందింది. అయితే, మనుషుల సంపూర్ణ ఆరోగ్యానికి 'తులసి' దోహదపడుతున్నదని 'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' తన పరిశోధనలో తేల్చింది. తులసి జ్ఞాపకశక్తిని మెరుగుపర్చడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తున్నట్టు తాజాగా వెల్లడించింది. దీంతో తులసి మొక్క ప్రాముఖ్యత గ్లోబల్ స్థాయికి చేరినట్లయింది.

హైదరాబాద్, : తులసి వివిధ రకాల ఒత్తిళ్లను తగ్గించడంతో పాటు రద్దీ ప్రదేశాల్లో నివాసం ఉండేవారిని కాలుష్యం నుంచి కాపాడుతున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. పనిచేయడం వల్ల కలిగే శ్రమ, చలి, పెద్ద శబ్దాల నుంచి ఉపశమనం కలిగించడంతో పాటు శరీర సమతుల్యతకు తోడ్పాటు అందిస్తున్నట్టు పేర్కొంది. బీపీ, రక్తంలో చక్కెరలు, కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తున్నట్టు పరిశోధనలో తేలింది. డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతున్నదని తెలిపింది. రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంతో పాటు లిపిడ్ ప్రొఫైల్‌ను మెరుగుపర్చడం, మానవ శరీరంలోని జీవన క్రియలను పెంపొదిస్తున్నట్టు ఆ నివేదిక వెల్లడించింది.

జీవన క్రియల పెంపు
ఒత్తిడి తగ్గించడంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది
గుండెపోటు రిస్క్ తగ్గుదల
'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' వెల్లడి

తులసితో మరిన్ని ప్రయోజనాలు ఇలా..: యాంటీ బ్యాక్టరీయా గుణాలు ఉన్న తులసి అనేక రకాల వైరస్‌లతో పోరాడుతున్నదని, జలుబును నివారించడంతోపాటు హ్యాండ్ శానిటైజర్, మౌత్ వాష్‌గా పనిచేస్తున్నట్టు ఆ పరిశోధనలో వెల్లడైంది. యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా రోగాల బారిన పడకుండా కాపాడుతున్నదని నివేదిక పేర్కొంది. మనిషి సానుకూల దృక్పథంతో ఉండేందుకు, ఆందోళన, డిప్రెషన్‌కు గురికాకుండా పనిచేస్తున్నట్టు తెలిపింది. మనిషిలో ఒత్తిడిని తగ్గించేందుకు మెదడులోని రసాయనాలైన డొపమైన్, సెరొటొనిన్‌ను బ్యాలెన్స్ చేస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. మన దైనందిన జీవనంలో రేడియషన్ల వల్ల కలిగే నష్టం నుంచి మన శరీరాన్ని రక్షించడంలో తులసి సహాయపడుతుందని, హాని కలిగించే పదార్థాల నుంచి కాపాడటంలో భాగంగా కాలేయ ఎంజైమ్‌ల ఉత్పత్తికి తోడ్పాటునందిస్తున్నట్టు నివేదిక వెల్లడించింది. ఈ చర్యతో మన శరీరంలో డీఎన్ఏకు కలిగే నష్టాన్ని తగ్గించి జీవకణాల ఆరోగ్యానికి బాసటగా నిలుస్తున్నట్టు స్పష్టం చేసింది. తులసిలో ఉండే యాంటీ ఇన్ఫ్లామెటరీ, యాంటీయాక్సిడెంట్ల కారణంగా గాయాలను త్వరగా తగ్గిస్తుందని పేర్కొంది. అల్సర్ నిరోధక ప్రభావాలు కలిగి ఉండటం, జీర్ణక్రియ సమస్యలు, కడుపునొప్పి, వాంతులు, విరేచనాల నుంచి ఉపశమనం కలిగిస్తున్నట్టు తెలిపింది. రక్తంలోని లిపిడ్‌ను తగ్గించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడటంతో పాటు గుండెపోటు రిస్క్‌ను తగ్గిస్తుందని 'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' తన పరిశోధనలో వివరించింది.

బొద్దింకలు వ్యాధుల కారకాలు



బొద్దింకల్ని చూడగానే చిరాకు పుడుతుంది. ఈ విషయం అలా ఉంచితే బొద్దింకలు ఎన్నో వ్యాధులకు కారణమవుతాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులు, వృద్ధులు బొద్దింకల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీటి ద్వారా వ్యాపించే కొన్ని ముఖ్యమైన వ్యాధుల గురించి తెలుసుకుని ఉండాలి.ఫుడ్ పాయిజనింగ్: అపరిశుభ్ర వాతావరణంలో తిరిగే బొద్దింకలు తాకితే మనం తాగేనీళ్ల, తినే ఆహారం కలుషితమవుతాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనివల్ల కడుపునొప్పి, వాంతులు, డయేరియా (అతిసారం), జ్వరం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓఆర్ఎస్)తో తగ్గించుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో యాంటిబయాటిక్స్ అవసరమూ ఉంటుంది.టైఫాయిడ్: బొద్దింకల నుంచి వచ్చే వ్యాధుల్లో తీవ్రమైనది టైఫాయిడ్. ఇది సాల్మొనెల్లా టైఫి అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది. కలుషిత జలం తాగినప్పుడు, కలుషిత ఆహారం తిన్నప్పుడు ఈ క్రిమి మన శరీరాల్లో చేరిపోతుంది. తీవ్రమైన జ్వరం, బలహీనత, తలనొప్పి, కొన్నిసార్లు మలబద్ధకం, ఇంకొన్నిసార్లు డయేరియా (అతిసారం).. ఇవి టైఫాయిడ్ లక్షణాలు. క్రిమి సోకిన 12 నుంచి 72 గంటల్లో టైఫాయిడ్ లక్షణాలు కనిపిస్తాయి. తగినంత విశ్రాంతి, యాంటిబయాటిక్స్‌తో దీన్నుంచి విముక్తి పొందొచ్చు.కలరా: బొద్దింకల నుంచి వ్యాపించే మరో వ్యాధి కలరా. అపరిశుభ్రమైన పరిసరాల కారణంగా కలరా సోకుతుంది. అతిసారం, నీళ్ల విరేచనాలు, వాంతులు మొదలైనవి దీని లక్షణాలు. డీహైడ్రేషన్ సమస్య ఉంటే ఐవీ ఫ్లూయిడ్స్, యాంటిబయాటిక్స్ అవసరమవుతాయి. పరిశుభ్రతే ప్రధానం: బొద్దింకల మూలంగా వ్యాధులు రాకూడదనుకుంటే ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారంపై మూతలు పెట్టాలి. చెత్తబుట్టలను క్రమం తప్పకుండా కడిగి శుభ్రం చేస్తూ ఉండాలి. అవసరాన్ని బట్టి పెస్ట్ కంట్రోల్ చేయిస్తూ ఉండాలి. చికిత్స కంటే వ్యాధి రాకుండా నివారించుకోవడం ఉత్తమం. అనుకోకుండా బొద్దింకల వల్ల ఫుడ్ పాయిజనింగ్ లాంటి సమస్యలు, ఇతర లక్షణాలు కనిపిస్తే సత్వరమే వైద్య సహాయం పొందాలి.



ఆవాలలో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

ఆవాల గురించి అందరికీ తెలిసిందే. వీటిని మనం ఎంతో కాలం నుంచే వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. ఆవ పిండిని ఊరగాయల తయారీలో ఉపయోగిస్తారు. అయితే ఆవాలను కేవలం వంటల్లో ఇలా ఉపయోగిస్తారు కానీ అవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం ఎన్నో ఉన్నాయి. ఆవాల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఆవాల్లో మెగ్నిషియం, క్యాల్సియం, మాంగనీస్, జింక్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, ఫైబర్ ఉంటాయి.

ఆవాలు ఘాటైన వాసనను కలిగి ఉంటాయి. వీటిని ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఆరోగ్య పరంగా ఆవాలు మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. ఆవాలలో ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ప్రతి 100 గ్రాముల ఆవాల్లో సుమారుగా 9.82 మిల్లీ గ్రాముల టోకోఫినా ల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది విటమిన్ ఇ లా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యంగా..: ఆవాలలో ఉండే టోకోఫినాల్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుకనే ఆవనూనెను వంటల్లో ఉపయోగించాలని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు, ఇది గుండెకు సంరక్షణను అందిస్తుంది. గుండె పోటు రాకుండా చూస్తుంది. ఆవాల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఊపిరితిత్తుల సమస్యలను, వాపులను తగ్గిస్తుంది. పోపు దినుసులుగా ఆవాలను ఉపయోగిస్తే అవి ఆకలిని పెంచుతాయి. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేట్లు చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం వంటి సమస్యలు ఉన్నప్పుడు మరుగుతున్న నీళ్లలో చిటికెడు ఆవాల పొడి, తగినంత తేనె వేసి ఇస్తే సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ఆవాల్లో క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలు ఉంటాయి.

పాదాల నొప్పులకు..: ఆవాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఆవాలను దంచి వాపు ఉన్న ప్రదేశంలో వేసి కట్టులా కడుతుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి.

ముఖ్యంగా గౌట్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అర బకెట్ వేడి నీటిలో ఒక టీస్పూన్ ఆవాల పొడి వేసి కాళ్లను కొద్ది సేపు అందులో ఉంచాలి. దీంతో పాదాల నొప్పులు తగ్గుతాయి. తెల్ల ఆవనూనె చర్మ రంగును మెరుగు పరుస్తుంది. దీన్ని శరీరానికి బాగా పట్టించి మర్దనా చేయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. తరచూ ఇలా చేస్తుంటే చర్మం మంచి రంగును పొందుతుంది. చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది.

సమృద్ధిగా పోషకాలు..: కొబ్బరినూనెలో ఆవనూనెను కలిపి శిరోజాలకు రాస్తుండాలి. దీంతో అన్ని రకాల జుట్టు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు చిట్లడం తగ్గుతుంది. చుండ్రు నుంచి బయట పడవచ్చు.

100 గ్రాముల ఆవాలలో తేమ 6.5 గ్రాములు, పొటాషియం 20.3 మిల్లీగ్రాములు, కొవ్వులు 39.7 గ్రాములు, ఫైబర్ 4.8 గ్రాములు. పిండి పదార్థాలు 23.8 గ్రాములు, క్యాల్షియ 490 మిల్లీగ్రాములు, ఫాస్ఫరస్ 700 మిల్లీగ్రాములు, ఐరన్ 7.9 మిల్లీగ్రాములు, టోకోఫినాల్ 9.82 మిల్లీగ్రాములు ఉంటుంది. 100 గ్రాముల ఆవాలతో మనకు సుమారుగా 540 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఆవాల ద్వారా మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ వేడి శరీరం ఉన్నవారు వీటిని తీసుకోరాదు. ఆవాలను చాలా తక్కువ మోతాదులో వాడుకుంటే ఎక్కువ ఫలితం పొందవచ్చు.

మంచి ఆలోచనలే శ్రీరామరక్ష..

చెడు వ్యసనాలు వదిలి నిర్మల మనస్సుతో ఉన్నంత కాలం మనలను ఏ మలినం ఆవరించదు. ఓ రకంగా నిర్మలమైన మనస్సు ఆరోగ్యానికి హేతువు.మన మనస్సు చేసే మంచి ఆలోచనలతోనే మన దేహం కూడా అదుపులో ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటుంది. చెడు ఆలోచనలను మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇకపోతే ఇది సత్యం. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని అంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలం టే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

వంశీ కృష్ణపై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి..

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేశం




టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

టీపీసీసీ ప్రజెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఎంపీ పై లిఖితపూర్వకంగా గురువారం ఫిర్యాదు చేసిన పెద్దపల్లి జిల్లా మంథని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేశం.. ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మెన్, తెలంగాణా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు,నియోజకవర్గంలో ఎంపి గడ్డం వంశీ కృష్ణ, ఎలాంటి సమాచారం లేకుండా మరియు కనీస ప్రోటోకాల్ పాటించకుండా,శ్రీధర్ బాబు, సీనియర్ నాయకులు, జిల్లా మంత్రాన్న గౌరవం లేకుండా మంథని నియోజకవర్గంలో మంత్రి, జిల్లా అధ్యక్షులు,జిల్లా అధికార ప్రతినిధులకు,మండల అధ్యక్షులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం వ్యక్తిగత వ్యాపార రాజకీయ ఉద్దేశంతో ట్రస్ట్, కులం ముసుగులో తిరుగుతూ, కాంగ్రెస్ పార్టికి తీవ్ర నష్టం కలిగించే విధంగా పరామర్శల పేరుతొ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సన్నిహితంగా వుంటూ కేవలం వారి కుటుంబ సభ్యులను సందర్శించిన సందర్భలు పదుల సంఖ్యలో ఉన్నాయి.దీని ద్వార మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురికావడం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులతో సన్నిహితంగా వుండడం వలన నియోజకవర్గ ప్రజలు సదరు ఎంపి కాంగ్రెస్ పార్టీన లేక ప్రతిపక్ష పార్టీ నాయకుడా అని సంఘటన వల్ల జరుగుతుంది.ఇలాంటి చేర్చించుకోవడం నాయకులు,కార్యకర్తలు అయోమయం,అసహనంలో వున్నారు.

ప్రజల దృష్టిలో ఎంపి వంశీ కృష్ణ విధానాలు కాంగ్రెస్ పార్టీని కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. నాయకులు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో వున్న సమయంలో పార్టీ పై తనకున్న ప్రేమతో తన రాజకీయ చతురత, అనుభవంతో ఉమ్మడి కరీంనగర్,వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించడం జరిగింది అలాంటి వారిపై,ఎంపి వంశీ కృష్ణ అనుభవలేమి, అసందర్భంగా బహిరంగ లేఖలు విడుదల చేస్తూ పైగా వ్యంగంగా విమర్శలకు దిగడం దుర దృష్టకరం, దీనిపై మంథని నియోజకవర్గంలోని శ్రీధర్ బాబు అభిమానులు, కార్యకర్తలు తీవ్ర ఆవేశంతో ఉన్నారు. కేవలం కులాన్ని ట్రస్ట్ ను అడ్డంపెట్టుకొని ధన బలం మరియు వ్యాపార దోరణితో, ఆధిపత్యం కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్టను దెబ్బతీయాలని చూడడం సహించలేని భాదాకరం. ఎంపీ ల్యాడ్స్ విషయంలో కూడా మంత్రి తో పరస్పర సహకారం లేకుండానే మంథని నియోజకవర్గంలో నిధులను ఇష్టం వచ్చినట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కేటాయించడం జరుగుతుంది. ఎంపి గడ్డం వంశీ కృష్ణ,ఏకపక్ష, ఒంటెద్దు పోకడ వల్ల మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున తక్షణం వారి పై తగు విచారణ జరిపి పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సెగ్గం రాజేశం అన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి..

మండల విద్యాధికారి దాసరి లక్ష్మి



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం లోని జెడ్పీహెచ్ఎస్ ఆరెంద పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి హాజరై చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలకు, తరగతి గదులకే పరిమితం కాదని, మన నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలను చూపే గొప్ప సాధనమని తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, పరిశీలనా శక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడమే సైన్స్ విద్య ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా దాని వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవాలని, మూఢనమ్మకాలను పారద్రోలి హేతుబద్ధంగా ఆలోచించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి, అభిరుచిని పెంచుకోవడంతో పాటు నిత్యజీవితంలో జరిగే సంఘటనలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని తెలిపారు. ప్రశ్నించడం, ప్రయోగాలు చేయడం, వాటి ఫలితాలను విశ్లేషించడం, ఆధారాలతో నిరూపించడం ద్వారానే నిజమైన శాస్త్రీయ విజ్ఞానం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ అంశాలపై అవగాహన పెరుగుతుందని, పోటీతత్వం అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. నరసింహారావు, సీఆర్పీ మల్లన్న, ఉపాధ్యాయులు సువార్త, పద్మజ, శ్రీవాణి, శ్రీలత, సహిందర్, రాజుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి : మాజీ ఎమ్మెల్యే మధూకర్

టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును గురువారం సందర్శించి ధాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడారు. అలాగే మార్కెట్ యార్డు సెక్రటరీతో ఫోన్‌లోమాట్లాడి ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. వెంటనే కాంటాలు పెట్టించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని సూచించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు రైతులు ధాన్యం తీసుకువచ్చి 20రోజులుగా ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు చేస్తుందా అని ఎదురుచూస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లను పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులు ప్రైవేట్ వాళ్లకు అమ్ముకుంటున్నారని పెద్దపెద్ద ఉపన్యాసాల్లో గొంతుచించుకుని మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అంటే ముఖ్యమంత్రి, మంథని ఎమ్మెల్యే దళారులకు అమ్ముకోమని రైతులను ప్రోత్సహిస్తున్నట్లుగా కనిపిస్తోందని, ఈనాడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాటలు వింటుంటే ప్రజలను ఎంత చులకనగా చూస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలను చులకనగా చూస్తూ రాజ్యాంగాన్ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. 80ఏండ్ల తర్వాత అనేక అవమానాలు, అనేక ఓటమిలు జరిగినా కాంగ్రెస్ పార్టీలోమార్పు రాలేదన్నారు.

ఇటీవల ఓ సభలో పంటను మూడు వేలు పెట్టి కొంటున్నారని సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇక్కడ కనీసం 2500పెట్టే వాళ్లు లేరని ఆయన అన్నారు. కాంటాలు పెట్టకపోతే రైతులు ఎవరికో ఎంతో కొంతకు అమ్ముకుంటారని, ఈ పంటను ఎవరు కొనాలే ఎందుకు బోనస్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారని ఆయన అన్నారు. పంటలు సరిగ్గా పండకుండా చేస్తున్నారని, పండిన పంటలను అడ్డికి పావుసేరు అమ్ముకునేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. మంథనిలో ఇంత పెద్ద రైతు సమాజం దుద్దిళ్ల కుటుంబానికి ఓట్లు వేసి ఆశీర్వదిస్తే ఏ వర్గానికి మేలు చేయడం లేదని ఆయన విమర్శించారు.

రైతులు మార్కెట్ యార్డులో వడ్లు పోసి 20రోజులుగా ఎదురుచూస్తుంటే ఈ రోజు ఏ ఒక్కరు ఇక్కడికి రాలేదని, మార్కెట్ యార్డు సెక్రటరీ, పాలకవర్గం కూడా రాకపోవడం రైతులపై వారికి ఎంత ప్రేమ ఉందోఅర్థం అవుతుందని అన్నారు. మళ్లీ ఏదైనా తుఫాన్ ప్రభావం ఉంటే రైతుల పరిస్థితి ఏంటనే ఆలోచన లేదని, ప్రజల కష్టాలను పట్టించుకోకుండా డబ్బు సంపాదనపైనే దృష్టి పెట్టారని అన్నారు. మార్కెట్ సెక్రటరీ మరో రెండు రోజుల్లో కాంటాలు పెడుతామని చెప్తున్నాడని, కానీ తక్షణమే కాంటాలు పెట్టి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ప్రభుత్వం దిగి వచ్చేలా కొనుగోలు చేసేలా చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు చూసి కూలీగా మారిన మల్లేపల్లి మాజీ సర్పంచ్ భర్త

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



రైతుల కష్టాలను చూసి చలించిపోయిన మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ భర్త స్వయంగా కూలీగా మారి రైతులకు అండగా నిలిచారు. ఏలినో ప్రభావంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో, వారి సమస్యను తన సమస్యగా భావించి రైతులతో కలిసి శ్రమదానం చేశారు. పంటలకు సాగునీరు అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన ఆయన, కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో తన సేవాభావాన్ని చాటుకున్నారు. చెరువులోకి నీరు చేరేందుకు అడ్డంకిగా మారిన కాలువలో పేరుకుపోయిన మట్టిని, పూడికను తొలగించేందుకు పలుగు చేతపట్టి రంగంలోకి దిగారు..

రైతులతో కలిసి కాలువలో పూడికతీత పనులు చేపట్టి, చెరువును నీటితో నింపేందుకు తన వంతు ప్రయత్నం చేశారు. సాధారణంగా ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారు తమ పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ప్రజా సమస్యలపై స్పందిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అరుదుగా కనిపిస్తుంది. కానీ మల్లేపల్లి మాజీ సర్పంచ్ భర్త మాత్రం రైతుల కష్టాలను చూసి చలించిపోయి, వారి పక్కన నిలబడి స్వయంగా శ్రమించడం పలువురి దృష్టిని ఆకర్షించింది. రైతులకు సాగునీరు అందితేనే పంటలు నిలబడతాయని, పంటలు ఎండిపోతే రైతు కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతాయని భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పదవులు, హోదాలు కంటే ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే ముఖ్యమని తన పనితీరుతో నిరూపించారు. రైతుల కోసం పలుగు పట్టి కాలువలో పూడికతీత పనుల్లో పాల్గొన్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు. రైతుల పంటలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, నీటి వనరులను సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

మోదీ ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

కేంద్ర పథకాల అమలులో బీజేపీ నాయకులకూ సమాచారం ఇవ్వాలి బీజేపీ నేతలు సబ్బాని సంతోష్, సామల అశోక్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంథని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మంథని పట్టణ బీజేపీ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ అన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాల్లో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కూడా సమాచారం అందిస్తే మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు.

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా అర్హులైన గృహ వినియోగదారులు తమ ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. సంప్రదాయ విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఈ పథకం దోహదపడుతుందని వివరించారు. ప్రజలకు ఉపయోగపడే కేంద్ర ప్రభుత్వ పథకాలను రాజకీయాలకు అతీతంగా స్వాగతించాలని, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా స్థానిక సంస్థలు చొరవ చూపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, సంబంధిత రాజకీయ పార్టీల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన మంథని మున్సిపాలిటీ పాలకవర్గానికి, అధికార యంత్రాంగానికి పట్టణ బీజేపీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

నేపాల్ టిబెట్‌కు చెందిన స్వెటర్ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నేపాల్, టిబెట్‌కు చెందిన స్వెటర్ విక్రయ కేంద్రాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న నేపాల్, టిబెట్ ప్రాంతాల వారికి మనమంతా అండగా నిలవా లని అన్నారు. ప్రతి సంవత్సరం వారు ఇక్కడికి వచ్చి స్వెటర్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. వారు మన సమాజంలో భాగమై, మనతో కలిసిమెలిసి జీవిస్తున్నారని,వారి జీవనో పాధికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.స్థాని కులుగా వారికి ప్రోత్సాహం అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ వేడుకలో ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక డివిజన్ అధ్యక్షులు శ్యామ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు తాడిచెట్టి విద్యాసాగర్, నలుబోల సతీష్, కట్ల శ్రీను, తోట రాజకుమార్, బియబాని, కల్లూరి పవన్ తదితరులు ఉన్నారు.

లయన్ డాక్టర్ రేకులపల్లి విజయకు చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా మాతృసవనం పురస్కారం..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాల (యతీంద్ర సప్తతి) సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతిభావంతులకు (మాతృమూర్తులకు) ఈ ప్రత్యేక గౌరవాన్ని అందించారు. హైదరాబాదులో ముచ్చింతలోని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాతృ సవనం అవార్డుతో సుల్తానాబాద్ శ్రీవాణి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లయన్ రేకులపల్లి విజయ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక , డైరెక్టర్ రేకులపల్లి సుష్మ ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విజయ కు అవార్డు రావడం మన ప్రాంతానికి శ్రీవాణి విద్యాసంస్థలకు దక్కిన గౌరవం అని తెలిపారు....

మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ : డాక్టర్ అనితా రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

మెడికవర్ హాస్పిటల్ హన్మ కొండ ఆధ్వర్యంలో హనుమ కొండలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో మెడికవర్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అనిల్ క్రిష్ణ జన్మదినోత్సవ వేడుకలు మానసిక దివ్యాంగుల మధ్య నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమం డలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హాజరై మాట్లాడుతూ అనిల్ క్రిష్ణ జన్మదినోత్సవము సందర్భంగా 220 మంది పిల్లలకు పండ్లు, కేక్ అంది వ్వడం సంతోషముగా ఉందని అలాగే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి ముందుకు వచ్చినందుకు అభినందించారు ప్రతి ఒక్కరూ తమ జన్మదినో త్సవాలు, ముఖ్యమైన రోజులు ఇలాంటి పిల్లల మధ్య నిర్వ హించుకుంటే పిల్లలకు ఆనందాన్ని పంచిన వారు అవుతారని, మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అన్నారు, ఉచిత వైద్య శిబిరాలు కూడా పిల్లల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు , కార్పొ రేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద సమాజసేవకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని డాక్టర్ అనితా రెడ్డి పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, ప్రవీణ్, మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం, సిబ్బంది మల్లికాంబ మనో వికాస కేంద్రం నిర్వహకులు రామలీల, కళ్యాణ్, సదా నందం, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com